# CapBuild

Capacity Buliding through Excellence
in Education & Holistic Learning

# S H K V P B TRUST SCHOOL






S.H.K.V.P.B.T.SCHOOL

e-magazine no.1-2, May 22



# ఓం శ్రీ గురుభ్యోనమః



## ఆశ్రమ విశ్వప్రార్థన

1. సత్యసుందర స్వరూపుడవైన ఓ పరమేశ్వరా! సత్యముగను, పవిత్రముగను, మృదువుగను ఉండు వాక్కును, నిర్మలమగు అంతఃకరణమును మాకు ప్రసాదింపుము.

2. అవ్యాజ కరుణామూర్తీ!

తను, మన, ధనములతో సదా ఇతరులకు మంచినే చేయుటకును, ఇతరుల యందు మంచినే చూచుటకును, మంచినే గ్రహించుటకును, తగిన సద్బుద్ధిని మాకు దయసేయుము.

3. దీనబంధూ! దయానిధే!

మా మనస్సు అచంచల విశ్వాసముతో, నిరంతరము నీ యందే నిలచియుండునట్లు అనుగ్రహింపుము. మాలో భక్తి జ్ఞాన వైరాగ్య బీజములు అంకురించి, పెంపొంది. ఆత్మానంద ఫలము నొసగులాగున ఆశీర్వదింపుము

4. ఓ పరంజ్యోతి స్వరూపా!

మార్గదర్శకుడవై, చీకటి నుండి వెలుగులోనికిని, అసత్యము నుండి సత్య వస్తువు కడకును, మృత్యువు నుండి అమృతత్త్వమునకును మమ్ము నడిపింపుము.

5. దేవదేవా!

నీ కృపచే మానవునికి మానవునికి మధ్య భేద బుద్ధి నశించి, సర్వజీవులు సమభావముతోను, ప్రేమ దృష్టితోను మెలగుదురు గాక! లోకములన్నియు శాంతి సౌఖ్యములతో వర్ధిల్లును గాక!

6. ప్రభూ!

అనుక్షణమును, అంత్యకాలముననుు నీ స్మరణమే మా జిహ్వ యందు నిలుచుగాక! నీ రూపమే మా మనస్సు నందు నిలిచి యుండుగాక! ఈ జన్మమే మా కడసారి జన్మమై నీసాయుజ్యమును పొందించుగాక!

పాహిమాం! పాహిమాం! పాహిమాం! పాహి!

మన వాక్కు పవిత్రముగా అంతఃకరణ నిర్మలముగ ఉండాలని, అందరిలో మంచినే చూడాలని, భక్తి జ్ఞాన వైరాగ్యాలు మనకు కలగాలని, మన మార్గం అజ్ఞానం నుండి జ్ఞానానికి మరలాలని, అందరిని సమభావనతో చూడాలని, అనుక్షణం పరమాత్మ స్మరణలోనే ఉండాలని మనం నిత్యం ఈ విశ్వ ప్రార్థన ద్వారా పరమాత్మని కోరుచున్నాము.జాతి, మత, కుల సంబంధం లేక అందరూ ఈ ప్రార్థన చేసుకోవచ్చు. ప్రతిరోజూ శ్రద్ధా భక్తులతో ఎవరైతే ఈ ప్రార్థన చేసుకుంటారో వారికి ఎప్పుడు ఏ విషయంలోనూ లోటు ఉండదని శ్రీ సద్గురు దేవులు అభయం ఇచ్చారు. ప్రార్థనను తప్పక కంఠస్థం చేసి ప్రార్థనాంశాలు అర్థం తెలుసుకుని ఆచరణ లోకి తెచ్చుకుంటే ఈ ప్రార్థన యొక్క సంపూర్ణ ఫలితాన్ని పొందవచ్చు అని శ్రీ మాతాజీ వారు చెపుతూ ఉంటారు.

## EDITORIAL BOARD

Sri.K.S.SaiBaba, IFS(Retd)
Chief Editor &Correspondent

Dr.P.Raghavendra Rao,
Ph.D (IIT-B)
Advisor

Sri.C.Roopkumar, M.Com
Admin,Logistics & PR

Sri.V.S R K V Prasad
Production & Designing

Smt.B.Srilakshmi,
Co-Ordinator

Smt.V.Anasuya, Telugu Teacher
Sri.K.Nagaraju, English Teacher

Student Editors:
P.Mukund(5th class)
Ch.Lahari(6th class)
D.DurgaCharan(7th class)
N.Priyadharshini(8th class)
V.Vedesh(8th class)
P.Dhatri(9th class)
Cover Picture: K.Dileep (7th class)

## From the correspondent`s desk

Dear Children,

Hope you all have liked our maiden issue of "CapBuild". It is a great medium to express yourself, be it a poem, a short story, an essay, a joke or a cartoon, with a rider that it should be your original contribution to the extent possible. We eagerly wait to have more and more of your write-ups for the magazine.

Francis Bacon (1561-1626 AD), the famous English essayist, said:

" Reading maketh a full man; conference a ready man; and writing an exact man;"

To speak casually may not need much effort, but if you are asked to put your thoughts and ideas cohesively and concisely on paper, it needs effort and practice. Start posting without inhibition and don't wait for perfection for it comes only with practice. If you make a beginning while in school, it makes it lot easier when you enter a college/ university, where writing skills are essential to excel in studies. Even when you enter a profession/job, with good writing skills you will be a cut above the rest. All the best!

Yours lovingly.

Sai Baba KS, Correspondent

Cap Build
Capacity Buliding through Excellence
in Education & Holistic Learning
Sri Sri Sri Hanumath Kali Vara Prasad Babu Trust School.
Sri Kali Gardens Ashramam - 522 508.

## *WHAT DO YOU FIND INSIDE*

1.వృక్షాలు
2.**In pursuit of science.**
>Periodic table of elements.
3.**చిన్నారి కళాకారులు.**
**>మహాత్ముడు**
**>ఐకమత్యం**
4.**Brain Teasers**
>Crossword
>Guess what
5.**మెదడుకు మేత**
**>ఏమిటది..**
**>పొడుపు కథలు**
6.**Art & Craft**
7.**Teacher`s column**
>Russia—Ukraine Conflict
8.**పాత పేజీలలో...**
9.స్నేహం

## FROM EDITORIAL DESK..

మన మొదటి మ్యాగజైన్ విజయవంతంగా పూర్తి అయిందని తెలియ చేయటానికి సంతోషస్తున్నాము. మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి మా, ఈ - మ్యాగజైన్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు. మొదటి మ్యాగజైన్ లో లానే ఈ మ్యాగజైన్ లో మరి కొన్ని విషయాలు చేకూర్చాము. ఇందులోని విషయాలు మరికొంత జ్ఞానాన్ని పెంచి, ఇతర విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. ఎంతో కొంత చారిత్రక, సామాజిక విషయాలు తెలియ చేస్తున్నందుకు మాకెంతో ఆనందంగా ఉంది.

ఇదే విధంగా ఇంకా ఎన్నో మ్యాగజైన్ లు విజయవంతంగా పూర్తి చేయటానికి మీ యొక్క సలహాల్ని, సహకారాన్ని మరియు ప్రోత్సాహాన్ని మీ నుండి ఆశిస్తున్నాము.

# RAMADAN

Ramadan celebrates the date in 610 CE when, according to Islamic tradition, the Quran was first revealed to the Prophet Muhammad. During the month, the believers all over the world are called upon to renew their spiritual commitment through daily fasting, prayer, and acts of charity. Although the fasting elements are perhaps the most noticeable parts of observation, Ramadan is much more than abstaining from food and drink. It is a time to purify the soul, refocus attention on God, and practice self-discipline and self-sacrifice.

# వృక్షాలు

వృక్షాలకు గల మరో పేరు తరువులు. ఇవి త్యాగ భావానికి ప్రతీకలు, కనిపించని దేవుడు అందరికి అమ్మ రూపంలో కనిపించినట్లే ప్రకృతిని పరిరక్షించేదుకు అమ్మ వంటివి వృక్షాలు. అలాంటి వృక్షాలను మనం మన అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నాము. వృక్షాలు మనలను పిల్లల్లా భావిస్తాయి. అందుకే మానవుల నుంచి ఏమీ ఆశించకుండా ప్రకృతి లో ఉన్న కాలుష్యాన్ని తగ్గిస్తాయి. కానీ మనం మన ప్రాణాలను కాపాడే వృక్షాలను నరికేస్తున్నాము.



మనం వృక్షాలనుంచి ఎంతో నేర్చుకోవచ్చు.ఒక సాధారణ వృక్షం 60 సంవత్సరాలు పెరిగితే సమాజానికి 15.70.000 రూపాయల విలువ గల సేవా సౌభాగ్యాన్ని కలుగ చేస్తుంది. 5,000 రూపాయల విలువ చేసే 1000 కిలోల ప్రాణ వాయువును ఇస్తుంది.

ఇక కొన్ని వృక్షాలలోని ప్రతి భాగం మూలికా వైద్యంలో, ఆయుర్వేద వైద్యంలో ఉపయోగ పడతాయి.

ఇంకొన్ని వృక్షాలు గింజల రూపంలో, టేకు రూపంలో, కాయ,పండు, ఆకుల రూపంలో ఒక్కొక్క వృక్షం ఒక్కో ప్రత్యేకతను ఆపాదించుకుని ప్రకృతితో మమేకమై పోయాయి.

వృక్షాలు తమలోని ప్రతి భాగాన్ని మానవులకు ఇస్తాయి. మనం కూడా వృక్షాల వలే నిస్వార్ధంగా ఉండాలి. మనం సమాజం కోసం వీలైనంతవరకు కృషి చేయాలి. అలాగే మన కుటుంబం కోసం కూడా అమ్మ (వృక్షం) లాగా పరితపించాలి.

మరియు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటితే అది వృక్షమై, మహా వృక్షమై మన ముందు తరాల వారికి రక్షణ గా నిలుస్తుంది. అమ్మ అందరికి ఏఏ సమయాలలో ఏమేమి అవసరమో అవి సమకూర్చిన విధంగా ప్రకృతి లో ఉన్న అనేక రకాలైన వృక్షాలు సమయానుకూలం గా మానవాళికి ఏదో ఒక విధంగా సహాయకారిగా నిలుస్తోంది.

**వృక్షో రక్షతి రక్షితః**

Kudusia Firdose,
8th class






The first periodic table, arrangement of all known elements in an orderly manner, to become generally accepted was by Russian chemist Dmitri Mendeleev in 1869. There are a total of 118 elements in which 92 are natural, 26 more atoms can be made artificially. Information about these can be understood by seeing the above periodic table. There are 86 metals, 18 non metals, 6 semi metals and 6 unknown elements. The elements are arranged in the order of increasing atomic numbers. Atomic number indicates number of protons in the atom. Protons are positively charged particles. Atoms also have electrons which are negatively charged particles. Since each atom is in general neutral, the number of electrons are equal to number of protons. The arrangement of electrons in different shells in an atom follows certain order and is known as electronic configuration. Electronic configuration helps to understand the number of electrons in each shell and whether the shell is closed or not.

On the left side of the periodic table there are alkali metals and on the right there are noble gases or inert gases. Alkali metals which are one electron short of their nearest closed shell structure are highly active in the chemical reactions. Similarly, the inert gas atoms are nonreactive as their shell structure is closed. In the bottom there are Lanthanides & Actinides. Elements after Uranium are called transuranium elements. All these elements are synthetic and unstable. Generally periodic table is available in horizontal format, but it is also available in vertical and circular formats.

D.Durga Charan, 7th class

Cap Build
Capacity Buliding through Excellence
in Education & Holistic Learning

# చిన్నారి కళాకారులు

## మహాత్ముడు



గాంధీ  మహాత్ముడు స్వాతంత్ర్య సాధన కొరకు బయలుదేరగా
ఈ జగత్తు ఆనందంతో నిండిపోయింది.
గాంధీ స్వాతంత్ర్య సాధన కొరకు వేగంగా నడవగా
ఈ భూమి కంపించి పోయింది.
మహాత్ముడు కన్నెత్తి చూడగా
అధర్మం గడగడ వణికింది.
జాతిపిత బోసినవ్వు నవ్వగా
స్వరాజ్యం కనుల ఎదుటే కనిపించింది.
బాపూజీ మాట్లాడినప్పుడు కంఠం
ఓంకారం వలె గణగణ మ్రోగింది.
గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య ఉద్యమానికి నడుం కట్టగా
స్వరాజ్యం అనెడి మోక్షము మన చేతికి చిక్కింది.

Aksharunnisa ,4th class.

## ఐకమత్యం

అందరు కలసి ఉంటే మంచిగా ఉంటుంది,
విడిపోతే బాధగా ఉంటుంది.
కుటుంబంలా కలిసి ఉంటే ఆనందంగా ఉంటుంది
అసలు ఇదే కదా ఐకమత్యమంటే.

Byularani, 3rd class.

అతి పిన్న వయసులో అందరూ కలిసి ఐకమత్యంగా ఉంటే బావుంటుందని, బోసి నవ్వుల బాపూజీని చూసి పరవశించి అలాగే ప్రకృతిని గురించి చక్కగా వివరించిన చిన్నారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము.

Editor.




Freedom fighters fashion show by  pre-primary kids.

# BRAIN TEASERS

## 1.Crossword




CLUES: Across

2.Duration of this very popular crop is 3 to 6 months.(5)

4.An example of Kharif season crop.(4)

5.The disease in groundnut caused by fungus.(5)

6.The term used for the crop grown in rainy season.(6)

8.Fusion of male and female gametes forms a ____(6)

9.The glands present in the endocrine pancreas.(9)

Down:

1.The appliances used to spray pesticides.(8)

3.The water reaches the plant drop by drop by this irrigation.(4)

7.The term used for fully developed embryo.(5)

K.Nagamani,8th class.

## 2. Guess what ?

1.What is the outermost layer in cells of plants and animals?

2.Which microbe can perform photosynthesis?

3. What are the parts of gynoecium?

4.Mass of electron in MeV/$c^2$?

5.What is the most attractive part of the flower?

6.What is the name of first Indian satellite?

7.What is the geographical area of India (Approximately)?

8.What is the formula of oxygen molecule?

9.The main constituent of coal is ___.

10. Crude oil is made up of _________.

S.LeelaSankar, 7th class

# మెదడుకు మేత

## ఏమిటది..

1. మన మనసుకు గాయమైతే మన శరీరంలోంచి బయటకు వచ్చేది?
2. నాకు ఆహారాన్ని ఇస్తే మరింత బ్రతుకుతాను, నీళ్లు పోస్తే చని పోతాను?
3. తెలుగు నెలల్లో వచ్చే చివరి నెల?
4.మనకు వాయువుని అందించేవి?
5. దీనిపై ఆధార పడితే మనిషి చలాకీతనం కోల్పోతాడు?
6. మనిషి ని నాశనం చేసేది?
7. అందరి లో ఉండవలసిన లక్షణం?
8. తెలుగు సంవత్సరం లో వచ్చే మొట్టమొదటి పండుగ?
9. మన దాహాన్ని తీర్చేది?
10. ఏమి జరిగినా తరిగి పోనిది?

N.Priya Dharshini,8th class

## పొడుపు కధలు

1. ఎగురుతుంటుంది కానీ రెక్కలుండవు, ఏడుస్తుంది కానీ కళ్లుండవు?
2. నీటిలో వేస్తే ఒకటి మునుగుతుంది ఒకటి తేలుతుంది ఒకటి కరుగుతుంది?
3. అన్నింటికంటే విలువైనది అందరికి అవసరమైనది?
4. ముళ్ళకంచెలో మిఠాయి పొట్లం?
5. ఒక చెట్టు రెండు కొమ్మలు నాలుగు రెమ్మ లు వంద ఆకులు?
6. కందుకూరి కామాక్షి కాటుక పెట్టుకుంది?
7. శివరాత్రికి జీడికాయ ఉగాదికి ఊరగాయ?
8. చెయ్యని కుండ పొయ్యని నీరు వెయ్యని సున్నం తియ్యగ నుండు?
9. అడవిలో పుట్టాను, మేదరింట్లో మెలిగాను, ఒంటి నిండా గాయాలు, కడుపు నిండా రాగాలు నీనెవరిని?
10. చూస్తే ఒకటి, చేస్తే రెండు తలకూ తోకకూ ఒకటే టోపీ?

G.Sumith,3rd class

# ART & CRAFT




Mubeena,9th class



Ritwik ,5th class



J.Pardu,2nd class



Veeru, 4th class



Anupama,4th class




P.Devisriphani,4th class

If you can`t find a way. Create one

# Teacher`s Column

## Russia – Ukraine conflict

Conflict occurs when disagreement arise between individuals, groups, communities and countries.

Russia is located between eastern Europe and Northern Asia and Ukraine is located in Eastern Eroupe

Reasons for Russia and Ukraine war

At the heart of the continent crisis between Russia and Ukraine is NATO (North Atlantic Treaty Organization) a group of 30 countries including the US, France and Germany.




Ukraine wants to join NATO which has not gone well with Russia. Russia thinks if Ukraine is allowed to join NATO, the group would move closer to Russia`s boarder. The other big reason is that a member country of NATO will be eligible for collective support by all members in case of external attack.




Ukraine wants to join NATO which has not gone well with Russia. Russia does not want NATO to allow Ukraine to become its member as it will expand the groupings foot print to its boarder.

Russia invaded Ukraine on Feb 24 2022, making a step escalating of the Russo-Ukrainian war, which began in 2014 following the Ukraine Revolution of dignity.

On the morning of 24th Febraury 2022, Russian president Putin announced that Russia was initiating a “special military operation” in the Donbas and launched a full-scale invasion into Ukraine.

International affairs analysts commented on 28th February 2022 Russia`s invasion of Ukraine, was another sign that world war III is already underway.

The war affected many countries or far away countries that neither have participated nor supported the war. India is no exception and sanctions on Russia, one of the world`s largest wheat and sunflower oil producers, have led to a spike in wheat and edible oil prices in India as well.

K.Nagaraju. (English Teacher)

CapBuild
Capacity Buliding through Excellence
in Education & Holistic Learning

# పాత పేజీలలో...

పూర్వం మన పాఠశాల విద్యార్థులచే రూపొందించబడి ప్రచురించబడిన వికాసం పత్రిక లోని ఒక ఆర్టికల్ ను తిరిగి ప్రచురించటానికి సంతోషిస్తున్నాము. Editor



E.Kamalalaya,9th class (1985-86)

## వరహాలుని కథ

బొంబాయి నగరమున ధనగుప్తుడు అను వర్తకుడు కలడు. అతనికి లేక లేక ఒక కుమారుడు జన్మించెను. అతనికి వరహాలు అని పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుచుండెను. బడికి పంపితే కాళ్ళు నొప్పులు అవుతాయని ఇంటి వద్దనే చదువు చెప్పించుటకు ఒక ఉపాధ్యాయుడిని నియమించెను. వరహాలు చిన్ననాటి నుండి చెడ్డ స్నేహితులతో స్నేహము చేయుచుండెను. ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు చెప్పినది వినక దొంగతనములు చేయటం మొదలు పెట్టెను. ఇంటిలోని ఇనుప పెట్టె తాళం తెరిచి డబ్బులు దొంగిలించటం మొదలు పెట్టెను. దొంగతనములు చేయుచు పట్టుబడెను. జైలు శిక్ష అనుభవించి, దేశ దిమ్మరి యై చివరకు ఆంధ్రదేశమునందలి డొక్కా సీతమ్మ గారి పంచన చేరెను. ఆవిడ వరహాలునకు భోజనము పెట్టెను. అయినను వరహాలు సీతమ్మ గారు ఆరవేసుకున్న పట్టు చీరను దొంగిలించి పారి పోతుండగా ఊరి వారు పట్టుకుని స్తంభమునకు కట్టి కొట్టుచుండగా సీతమ్మ గారు కట్లు విప్పించి ఇంటికి తీసుకు పోయి పట్టు బట్టలు ఇచ్చి కొంత డబ్బు కూడా ఇచ్చి వ్యాపారము చేసుకోమనెను. ఈ సంఘటనకు చలించిపోయిన వరహాలు తన తప్పు తాను తెలుసుకుని ఆ డబ్బు తీసుకుని తిరిగి బొంబాయి వెళ్లి వ్యాపారము చేసుకుని ధనవంతుడై తల్లిదండ్రులను ఆదరించెను.

V.Prasad, 8th class(1985-86)


S.H.K.V.P.B
TRUST SCHOOL
(Recognised by the Govt. of A.P.)
NURSERY, L.K.G. TO X CLASS
Under the Guidance of IFS, IPS officers and IIM, IIT Professors
Sri Kali Gardens Ashramam, NAMBUR - 522508,
Guntur (Dt.), A.P.
9502342424, 85008 94211
e-mail : shkvpbrschool@gmail.com
S H K V P B TRUST SCHOOL
Admissions Open

## INFRASTRUCTURE

- SHKVPB Trust school, Kali Gardens, Nambur was founded in 1981 by Gurudev Sri Hanumath Kali Vara Prasad Babuji Maharaj to provide value-based education coupled with academic excellence to the children from the neighboring villages.
- The school is located in a mango garden in a verdant greenery spanning 5 acres.
- Spacious class rooms, well maintained toilets, vast playground and a RO plant for drinking water.



- The school has well equipped Science laboratory, Library, Computer lab, English lab (with 20 computers) and a mini-auditorium of 100 seating capacity with over-head LED projector, 48" TV and PA system.

## EDUCATION AT THE SCHOOL

- Equal emphasis is given to teach Telugu and Hindi, and also efforts to introduce Sanskrit in mixed mode with Hindi as second language.
- Emphasis is on concept and activity-based learning to encourage pleasure in learning.
- Imbibing values based on truth, honesty & integrity, compassion, love & sincerity to inculcate good conduct and discipline for overall personality development.
- An advisory council with retired IFS & IPS officers, professors from IITs and IIMs to guide academic, co-curricular and extra-curricular activities.
- English Grammar & Composition, Communication skills, General knowledge and Personality Development through special classes.



- Demonstration of all prescribed science experiments by teachers and possible group learning by students.
- Computer training in MS Windows, Word, Excel, Power Point, Access and programing concepts using PYTHON language.

- Four Houses - SATHYAM, SHANTHI, DAYA & PREMA, constituted to encourage team spirit and inter-house competitions and to prepare for inter school competitions.
- To engage students in co-curricular and extra-curricular activities through Literary, Cultural, Sports and Gardening clubs.
- Special classes in Hindi for the examinations conducted by Dakshina Bharatha Hindi Prachara Sabha to facilitate an advantage in central government jobs and jobs in other parts of the country.
- A monthly bi-lingual e- Magazine, "CapBuild" is published to exhibit latent talents of children.
- Regular Interactive Parent-Teacher meetings
- Scheduled Educational tours and field visits to reinforce learning in class-room.
- Separate slot hours to encourage reading habit in children.
- Library has sufficient & good collection of books to make reading informative and interesting.
- Provide counseling & learning environment to prepare for various competitive examinations for government jobs, Group services Civil services, Banks & Insurance jobs, Police and army recruitments etc.
- Efficient transport facility from neighboring villages to campus.
- Has good academic record with many alumni in various prestigious positions in and outside the country.
- Alumni support in counselling and training students, developing infrastructure and scholarships.






- తెలుగు, ఇంగ్లీష్‌లతో పాటు హిందీ, సంస్కృతానికి ప్రాధాన్యత.
- మనో వికాసం పెంపొందే విధంగా నిజాయితీ క్రమశిక్షణ మంచి ప్రవర్తన తో కూడిన విషయాత్మక మరియు ప్రయోగాత్మక విలువలతో విద్యా బోధన.
- విశాలమైన ఆవరణలో క్లాస్ రూంలు, సైన్స్ ప్రయోగ శాల, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ మరియు 100 సీట్ల సామర్ధ్యం గల మినీ ఆడిటోరియం, L. E. D. ప్రొజెక్టర్, 48"T. V & పబ్లిక్ అడ్రస్ సిస్టమ్.
- సువిశాలమైన ఆటస్థలం, మంచి నీటి కొరకు R.O. ప్లాంట్ మరియు పరిశుభ్రమైన మరుగుదొడ్లు.
- కంప్యూటర్ శిక్షణలో ఎమ్. ఎస్. వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, యాక్సెస్, పైథాన్ లాంగ్వేజ్ లో ప్రోగ్రామింగ్.
- వ్యక్తిగత వికాసం, పోటీతత్వం పెంపొందించుటకు సత్యం, శాంతి, దయ, ప్రేమ హౌసెస్ గా విభజన, వారి మధ్య నిరంతర పోటీ కార్యక్రమాలు.
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్రేతర ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలాకై దక్షిణ భారత ప్రచార సభ సహకారంతో హిందీ లో శిక్షణ.
- క్రమం తప్పకుండ పేరెంట్, టీచర్ మీటింగ్స్.
- సాంకేతిక విజ్ఞాన పర్యటనలు.
- పఠనాసక్తి పెంపొందుటకు ప్రత్యేక టైమ్ టేబుల్.
- తక్కువ ఖర్చుతో పరిసర గ్రామాల నుండి రవాణా సదుపాయం.
- దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులచే కౌన్సిలింగ్, స్కాలర్ షిప్ లు, సదుపాయ అభివృద్ధి.







CORRESPONDENT
K.S. Sai Baba
I.F.S (Retd.)

- Served in the Karnataka cadre of the Indian Forest Service for three decades.
- Retired as Additional Principal Chief Conservator of forests
- Also worked as Principal Secretary, Government of Karnataka
- Counsels and trains many aspirants for central civil services, bank recruitment, etc.

IFS, IPS & IIM, IIT ప్రొఫెసర్ల యొక్క నిరంతర పర్యవేక్షణ.

# స్నేహం

అనగనగా సింధు, మను, వర్ష, సత్య, లక్ష్మి, నవ్య అనే 6 గురు స్నేహితులు ఒక పాఠశాలలో చదువుకునే వారు. సింధు, మను ఆ పాఠశాలలో L. K. G. నుండి చదువుతున్నారు. వారు ఒకటవ తరగతి లో ఉండగా వర్ష, లక్ష్మి అనే ఇద్దరు చేరి వీరితో స్నేహం గా మసలుతున్నారు. అలా ఉండగా ఒక రోజు లక్ష్మి అనే అమ్మాయి మను మీద ఉపాధ్యాయురాలికి చాడీలు చెప్పింది. అది ఏమిటంటే పొరపాటున మను మంచి నీరు తాగుతున్న సమయం లో తన మంచి నీళ్ల డబ్బా లో ఒక చిన్న పుల్ల పడిందని, లక్ష్మి ఉపాధ్యాయురాలకి ఈ అమ్మాయి మంచి నీటి డబ్బా లో పుల్ల వేసుకుని తాగుతుంది అని వెటకారం గా ఉపాధ్యాయురాలికి చెప్పింది. ఆ రోజు నుంచి లక్ష్మి మను మీద చాడీలు చెబుతూనే ఉంది. ఇదిలా ఉండగా 3వ తరగతి లో ఈ నలుగురు స్నేహితులతో పాటు సత్య అనే అమ్మాయి చేరింది. కానీ కొన్ని రోజులకి ఈ స్నేహితుల మధ్య చిన్న చిన్న గొడవలు మొదలైనాయి. చిన్న గొడవే పెద్దది అయి ఒకరితో ఒకరు మాట్లాడుకోవటం మానేశారు. 5వ తరగతి అయిపోయేసరికి కరోనా అనే వ్యాధి భారత దేశం మొత్తం చాలా ఎక్కువగా వ్యాపించింది. పాఠశాలలు మూసి వేశారు. కొన్ని రోజులకు ఆన్లైన్ క్లాస్ లు పెట్టారు. చాలా నెలల తరువాత పాఠశాల లు తెరుచుకున్నాయి. కానీ ఆ 5 గురు స్నేహితులలో లక్ష్మి, వర్ష మాత్రమే మిగిలారు. మిగతా వారు వేరే పాఠశాలలకు వెళ్లి పోయారు. వీరిద్దరూ మిగతా వారిని తలచుకుని చాలా బాధ పడ్డారు. వారితో గడిపిన క్షణాలు గుర్తుకు వచ్చాయి. అపుడు వారిలోని మంచి తెలిసి వచ్చింది. లక్ష్మి కన్నీటి పర్యంతమై పశ్చాత్తాపం చెందింది. అప్పుడు మంచి స్నేహితుల విలువ తెలిసి వచ్చింది.

నీతి : మనకు మంచి స్నేహితులు ఉన్నప్పుడు వాళ్ళ విలువ తెలియదు. వాళ్ళు మనలను వదిలేసి వెళ్లి పోయిన తరువాత తెలిసి వస్తుంది.

G.Padmavathi,7th class

## Answers

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| S | | | | | | | | | | |
| P | A | D | D | Y | | | | | | |
| R | | R | I | C | E | | | | | |
| A | | I | | | | | | | | |
| Y | | P | | T | I | K | K | A | | |
| E | | | | | | | | | | |
| R | | | | | | | | | | |
| S | | | | | K | H | A | R | I | F |
| | | | | | Z | Y | G | O | T | E |
| E | N | D | O | C | R | I | N | E | | T |
| | | | | | | | | | | U |
| | | | | | | | | | | S |

Guess what
1.Cell membrane
2.Algae
3.Stigma & Ovary
4.0.511
5.Petal
6.Aryabatta
7.3287300 sq.km
8.$O_2$
9.Carbon
10.A mixture of hydrocarbons

ఏమిటది..
1. కన్నీరు
2. నిప్పు
3. ఫాల్గుణం
4. ఉగాది
5. యంత్రం
6. గర్వం
7. మంచి
8. చెట్లు
9. నీరు
10. సముద్రం

పొడుపు కథలు
1. మబ్బులు
2. తాంబూలం (ఆకు, వక్క, సున్నం)
3. ప్రాణం
4. తేనెపట్టు
5. రూపాయి
6. గురివిందగింజ
7. మామిడి కాయ
8. కొబ్బరి కాయ
9. మురళి
10. కలం

## భర్తృహరి సుభాషితాలు

2.తరువు లతిరసఫలభార గురుత గాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘు
డుద్ధతులు గారు బుధులు సమృద్ధి చేత
జగతి నుపకర్తలకు నిది సహజగుణము...!

భావం - బాగా పండ్లున్న చెట్లు ఆ భారంతో వినమ్రంగా వంగి ఉంటాయి. నీటితో నిండిన మేఘాలు ఆ బరువుతో ఆకాశంలో మరీ పైపైన కాకుండా కిందుగా సంచరిస్తుంటాయి. ఎక్కువ సంపద ఉన్నదని, మనకే అన్నీ తెలుసుననని గర్వపడ రాదు. ఎంత జ్ఞానం సంపాదిస్తే అంతలా ఒదిగి ఉండటం, పరోప కార గుణం కలిగి ఉండటం ఉత్తముల లక్షణం, వృక్షాల వలే.

### e-Magazine release event




### Inter House Events: Story telling, Sports




### Women`s Day Celebrations




### Career guidance



### Awareness on Good touch & Bad touch by AP Police



SHKVPB TRUST School, Sri Kali Gardens, Nambur –522508
E-mail : shkvpbrschool@gmail.com, Phone.Nos :9618702636,9502342424